# ప్రభువుకు ఒక ప్రతిజ్ఞ

పరలోకమందున్న మా తండ్రి నీ నామము పరిశుద్ధ పరచబడును గాక. నీ నియమము నా హృదయములోనికి మరీ ఎక్కువగా వచ్చును గాక మరియు అనిత్యమైన నా శరీరములో నీ చిత్తము నెరవేరును గాక. అవసరమగు ప్రతిసారి సహాయము కొరకు నీవు వాగ్దానము చేసిన కృప యొక్క సహకారంముపై ఆధారపడుతు, మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా ఈ ప్రతిజ్ఞను నేను నమోదు చేయుచున్నాను.

ప్రతిదినము కోతపని యొక్క సామాన్యమైన ప్రయోజనములను పరలోక కృపాసనము వద్ద జ్ఞాపకమంచుకొందును, ప్రత్యేకముగా నాకు నేనుగా ఆ పనిలో పాల్గొని గొప్ప భాగ్యముగా ఎంచి, ఆ పనిలో మరియు సర్వత్ర ఉన్న ప్రియమైన సహపనివారితో సంతోషించెదను.

సాధ్యమైతే ఇంకను, నిన్ను మరియు నీ ప్రియమైన మందను సేవించుట కొరకు మేలైన సమర్థునిగా చేయు లక్ష్యమునకు నా తలంపులను, మాటలను మరియు క్రియలను పరీక్షించుకొనుచు, నేను చాలా జాగ్రత్తగా ప్రతిజ్ఞ చేయుదును.

దయ్యములున్నవను వాదములకు, మంత్ర తంత్రకార్యములకు సంబంధముగల ప్రతి విషయము నెదిరించుటకు నేను మెలకువగా నుందునని నీకు ప్రతిజ్ఞ చేయుదును. తండ్రియైన దేవుడు మరియు ప్రభువైన యేసుక్రీస్తు మాత్రమే నాకు యజమానులుగా నున్నారని జ్ఞాపకముంచుకొనుచు, అపవాది ఉనికిగల ఈ చిక్కులను నేను ప్రతి సబబైన మార్గము ద్వారా తప్పక ఎదిరించెదను.

నేను అన్ని సమయములందును మరియు అన్ని స్థలములలోను నాకు వ్యతిరేక లింగము గల వారి యెడల, అందరిలో అనగా ప్రభువు ప్రజల సమావేశం యొక్క సమక్షములో ఎట్లు నడుచు కొందునో అదే విధముగా ఏకాంతమందును నడుచుకొందునని, మళ్ళీ ప్రతిజ్ఞ చేయుదును.

కాబట్టి సాధ్యమైనంతవరకు, నాకు వ్యతిరేక లింగము గల వారితో ఒకేగదిలో ఏకాంతమందు ఉండుటకు మానుకొందును, గది తలుపు విశాలముగా తెఱువ బడియుండిన తప్ప.

సహోదరుల విషయంలో వారి భార్య, బిడ్డలు, తల్లి మరియు రక్త సంబంధమైన సహోదరి యొక్క ఆకాంక్షను; సోదరిమణుల విషయంలో వారి భర్త, బిడ్డలు, తండ్రి మరియు రక్త సంబంధమైన సహోదరుల యొక్క ఆకాంక్షను నేరవేర్చెదను.

R 4191:5,6; 4263:6; 4382:3; 4383:1